కథ

సైకిల్ టేరియట్

● పరస లక్ష్మీదేవి ●

ఆరోజు కూడా బస్సు స్టేజీలో ఆగకుండా ముందుకు వెళ్ళి ఆగింది.

పరుగు పందెంలో ఆటగాళ్ళలా తమ బలాబలాలు తేల్చుకోవడానికి ఒక్కసారే పరుగులు పెట్టారు ప్రయాణీకులు. ఆడ, మగ, పిల్ల, పెద్ద, తేడా లేకుండా అందరూ ఆ పరుగు పందెంలో పాల్గొన్నారు. అర్జునుడికి గీతను బోధించే టి.వి. కృష్ణుడిలా విద్వాలాపంగా నవ్వుకుంటున్నాడు డ్రైవర్. దూరదర్శన్ వారు చిత్రలహరి కార్యక్రమం ఏడు గంటల యాభై వి.లకు అని ప్రకటించి ఎనిమిది గంటల పది వి.లకు ప్రసారం చేసినట్టు కాకుండా ఆ రోజు కరక్ట్ టైముకే వచ్చింది. అదృష్టవంతులు బస్సు ఎక్క గలిగారు. కొంత మంది ఫుట్‌బోర్డు మీద కాలిబొటన వేలు మాత్రం పెట్టి అమ్మయ్య అని లాటరీలో ఆఖరి ప్రైజు మాత్రమే వచ్చినట్టుగా విట్టూర్చారు.

నాకు మాత్రం సిటీ బస్సు ఎక్కడంలో సిక్స్ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఉంది. వాళ్ళని వీళ్ళని తోసుకుంటూ లోపలికి వెళ్ళిపోయారు. స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం. వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం అని వ్రాసి ఉన్న సీటుపైన మగవాళ్ళు హాయిగా కాలు మీద కాలు వేసికొని కూర్చుని స్త్రీలను గౌరవించడం ఎలాగా? అని చర్చించుకుంటున్నారు. సీటు దొరక్క నిలబడ్డ కొందరు మగవాళ్ళు 'గేదెకు దురద పెడితే శరీరాన్ని గోడకు రాసుకున్నట్లుగా' తమ శరీరాన్ని ఆడవాళ్ళకేసి రాసుకుంటున్నారు.

కండక్టర్ అభిమన్యుడికి అన్నయ్య అయివుంటాడు. ఆ అభిమన్యుడికి పద్మవ్యూహంలోకి వెళ్ళడం మాత్రమే తెలుసు. ఈ అభిమన్యుడికి వెళ్ళడం, రావడం, పని లేకున్నా అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు ఆడవాళ్ళను రాసుకుంటూ, తిరగడం కూడా తెలుసు. ఈ అభిమన్యుడు "టికెట్ టికెట్" అంటూ వా దగ్గరకు కూడా వచ్చాడు. అలవాటుగా "పాస్" అన్నాను. నిజాయితీపరుడైన ప్రభుత్వోద్యోగిగా "పాస్ చూపించండి" అన్నాడు. బేగ్ జిప్పు తీసి పాస్ చూపించి, అప్పుడు యధాలాపంగా బేగ్‌లోకి చూసాను. ఒక్కక్షణం గుండె ఆగినట్లైంది. బేగ్ అంతా అటు ఇటు తిప్పి చూసాను. అయినా కనిపించలేదు. నాకు ఏం చేయాలో తోచలేదు. ఇపుడు అదిపోతే ఎలాగ? అది లేకుండా ఆఫీసుకు వెళ్ళి నేను చేసేదేముంది....ఛ ఛ! ఇంత మతిమరుపు వచ్చేసిందేమిటి నాకు? అప్పటికప్పుడు బస్సు దిగి వేరే బస్సు కేచ్ చేసి ఇంటికెళ్ళి అది తేవాలన్పించింది. కానీ, అప్పటికే ఆఫీసుకు టైమ్ అయిపోయింది. ఇప్పుడు ఆఫీసుకు వెళ్ళి గోళ్ళు కొరుక్కుంటూ కూర్చోవాలి. కొరకడానికి గోళ్ళు కూడా లేవే! ఏం తోచనప్పుడు గోళ్ళు కొరకడం అలవాటు నాకు.

నా చేతి గోళ్ళు ఎప్పుడో అయిపోయాయి. పోనీ అది ఆఫీసుకు వెళ్ళే దారిలో కొందామన్నా నెలాఖరు రోజులు. చేతిలో అంత డబ్బు లేదు. అయినా

ప్రతిదీ కొని ఎవరు బాగుపడ్డారు గనుక. పక్క వాళ్ళ దగ్గర తీసికోవాలి గాని.

నా ఆలోచనల్లో నేను కొట్టుకుపోతూ ఉండగా నే నేను దిగవలసిన స్టేజీ వచ్చేసింది. అందర్నీ తోసుకుంటూ బస్సు దిగేసాను. అన్యమనస్కంగా నా అడుగులు ఆఫీస్ కేసి పడుతున్నాయి గానీ, నా మనస్సు మాత్రం "దాని" చుట్టూనే తిరుగుతోంది.

ఆఫీసులో కూర్చున్నా గానీ, ఎవరితోనూ మాట్లాడాలనిపించలేదు. మనసంతా విరాగ్గా ఉంది. ఆఫీసులో అంతా ఎవరి పనుల్లో వాళ్ళు ఉన్నారు. కొందరు ఆ రోజు పేపరు తలొక పేజీ చదువుతున్నారు. కొందరు క్రికెట్ వింటున్నారు. మరి కొందరు రాత్రి చూసి వచ్చిన సినిమా గురించి చర్చించుకొంటున్నారు. నాకు వీళ్ళందరినీ చూస్తుంటే చాలా అసూయగా ఉంది. అయినా ఎవరిని చూసి ఏమి అనుకొని ఏం లాభం. నా ఖర్మ ఇలా కాలింది. నేను 'అది మర్చిపోకుండా ఉండి ఉంటే నా' అనుకున్నాను మనసులో.

నా ముఖం చూసి మా కొలీగ్ అడగనే అడిగాడు "ఏమిటి మేడమ్! ఆఫీసుకు వచ్చిన దగ్గర్నుంచి విరాగ్గా ఉన్నారు. ప్రొద్దుట రేడియోలో 'జనరంజని' కార్యక్రమంలో మీకిష్టమైన పాట వేయలేదా? లేకపోతే మీ పక్కింటావిడ ఏమైనా పట్టు చీర కొన్నారా? అదీగాకపోతే మీ ఎదురింటి వాళ్ళు కలర్ టి.వీ గాని కొన్నారా? ఇందులో మీ విరాకుకు కారణం ఏమిటో సెలవిస్తారా?" అతను తన సహజ ధోరణిలో తను మాట్లాడాడు.

నాకు అసలే విరాగ్గా ఉందేమో! అతని మాటలకు నాకు కోపం వచ్చింది. "ఏంటండీ? మీ జోక్స్ మీరూను. నేను అసలే "తెలుగు నవల" తెచ్చుకోవడం మరచి పోయివచ్చాను అనుకుంటుంటే! రాత్రి కొన్ని పేజీలు చదివాను. ఇంటిలో ఉన్నప్పుడు నవల చదివి టైము వేస్ట్ చేయడం ఎందుకులే? రేపు ఆఫీసులో చదవవచ్చు కదా! అనుకున్నాను. అది ఈ రోజు బేగ్‌లో పెట్టుకోవడం మర్చిపోయాను. లేకపోతే నేనూ మీలాగే పనిలో పూర్తిగా మునిగి పోయి ఉందును. ఇప్పుడైనా టైము వేస్ట్ చేయడం ఎందుకులే. గోరింటాకు పెట్టుకోవాలని నాలుగురోజుల పట్టి అనుకుంటున్నాను. ఇప్పుడు ఆ పనైనా చేస్తాను" అంటూ అతనికి మరొక మాటకి అవకాశమివ్వకుండా గోరింటాకు కొనడానికి బయటికి అడుగులు వేసాను.

అది ఓ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం అని పాఠకులకు ప్రత్యేకంగా చెప్పాలా? ●

సమీక్ష

శ్రీమతి

యువ ఇంజనీర్ వేంపల్లి నిరంజన్ రెడ్డి కలం నుంచి వెలువడిన మరో డైరెక్ట్ నవల ఈ 'శ్రీమతి'.

ఇంత వరకూ ఆయన రాసిన 12 నవలల్లో ఏదొక విభాగానికి చెందిన ఇన్‌ఫర్మేషన్, వినోదాన్ని అందించారాయన. కానీ ఈ నవలను సందేశాత్మకంగా తీర్చిదిద్దారు.

మధ్య తరగతి కుటుంబాలలోని అమ్మాయిలు ఎప్పుడూ ఊహల్లో తేలుతుంటారు. ఊహలంత అందంగా జీవితం ఎప్పుడూ ఉండదు.

'రాజీ'కి మధ్య తరగతి జీవితం అంటే అసహ్యం. ఒక అందమైన ఆస్థిపరుడు భర్తగా వచ్చి తనను కార్లలో తిప్పుతూ, స్టార్ హోటల్స్‌లోని విందులు, వినోదాలను రుచి చూపిస్తూ ఏ కన్నెపిల్లా ఊహించలేనంత, అంతస్తులో కూర్చోపెడతాడని ఊహిస్తుంది. అలాంటి 'శరత్' భర్తగా దొరుకుతాడు. కానీ విధి వక్రించటం వలన కష్టాలు ఎదురయ్యాయి. వాటిని తట్టుకునేందుకు తను సినీనటిగా మారాలన్న ఆశలతో పరుగుతీసి ఎదురుదెబ్బ తింటుంది.

ఒక యదార్థ సంఘటన ఆధారంగా కథ నడిపించడం వలన చదివే వారికి ఆ పాత్రలు మనకు పరిచయమున్నట్లే అనిపిస్తాయి. అర్హతకు మించి ఆశలు పెంచుకోకూడదన్న సందేశంతో సాగిన ఈ నవల ప్రతి ఒక్కరూ చదవాల్సిందే!

ప్రచురణ: గురు పబ్లికేషన్, మాచవరం, విజయవాడ—520 004 వెల: రూ.36 పేజీలు: 270

— శర్మాజీ.

తెల్లమచ్చలకు చికిత్స

తెల్లమచ్చలకు నివారణ లేదనుకోకండి. సకాలంలో చికిత్సచేస్తే అన్ని వ్యాధులవలె నయమౌతుంది. దీర్ఘకాలిక పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చలను రూపుమాపే విధానాన్ని కనుకొన్నాం. ఈ మందు ప్రభావం వల్ల వాడిన వెంటనే చర్మంలో మార్పు ప్రారంభమై సహజ వర్ణానికి వస్తుంది. ఇతర మందులు వాడి నిరాశ చెందిన వారు మా మందువాడి సంతృప్తి పొందండి. మీ వ్యాధి పూర్తి వివరాలు రాసి ఉచితంగా ఒక మందు పాకెట్ పొందండి.

SHRI AURVEDIC PHARMACY (M/51)
P.O. KATRISARAI (GAYA)

గ్రే హెయిర్ నల్లగా మారుతుంది

హెయిర్ డై అవసరం లేకుండా వెంట్రుకలు ఎర్రబడకుండా, ఊడిపోకుండా ఆయుర్వేద చికిత్సా విధానం పనిచేస్తుంది. ఎర్రజుత్తు సహజమైన నలుపు రంగులోకి మారుతుంది. జుత్తు మెరుపుతోపాటు, పొడవుగా పెరుగుతుంది. తలకు చల్లదనాన్ని ఇస్తుంది. కళ్ల బలహీనతను నివారిస్తుంది. ఒక కోర్సు మందు (లోనికి, బయటికి వాడేది) 45 రూ. పోస్టేజి అదనం.

SHRI AYURVEDIC PHARMACY (M/85)
P.O. KATRISARAI (GAYA)